

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబాబాద్
బుధవారం 29-4-2026 పేజీలు : 5

# ఇద్దరు కొడుకులకు ఉరివేసి తండ్రి ఆత్మహత్య

**తొర్రూరు పట్టణశివారులో దారుణఘటన**

**తొర్రూరు, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు పట్టణ శివారులోసోమవారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది. తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుంశావలి (30)అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై, తన ఇద్దరు కొడుకులైన కిన్నెర విలాస్ (5) కిన్నెర వికేష్ (3)ఉరివేసి అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుంశావళి మెకానిక్ పనిచేస్తూ జీవన కొనసాగించేవాడు. ఇటీవల కాలంలో అతను మద్యానికి బానిస అయ్యి తరచు తన భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు....

మిగతా 4లో...



# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**- రైతులకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం-ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**కేసముద్రం,ఏప్రిల్ 28( ప్రజాజ్యోతి ):** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ చేయమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యమురళి నాయక్ అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధి ధన్నసరి గ్రామంలో పిఎ ఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని అంతేకాకుండా రైతులు పండించిన వరి ధాన్యం పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇస్తుందని రైతు భరోసా నిధులు ఇస్తుందని అంతేకాకుండా రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని దళారులను ఆశ్రయించవద్దని పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు.

మిగతా 4లో...



# ఆయిల్ పామ్ సాగుతో రైతుకు భద్రత

- ధైర్యంగా పంట సాగు చేసి లాభాలు పొందాలి
- రైతులను మోసగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి
- రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**తొర్రూరు, ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులకు ఆర్థిక భద్రత లభిస్తుందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తెలిపారు. తొర్రూరు మండలం హరిపిరాల శివారులోని పామాయిల్ నర్సరీలో మంగళవారం ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఫామ్ ఆయిల్ సాగుపై ఆయిల్ ఫీడ్ జిల్లా ఇన్చార్జి సిహెచ్ దయాకర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి తో కలిసి జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. పంట మార్పిడి లో భాగంగా ఆయిల్ ఫామ్ సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.

మిగతా 3లో...

# జిజ్ఞాస ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గర్వకారణం
- త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటనున్న విద్యార్థులు
- కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు

3 లో..



# రైతులు మార్కెట్ కి ధాన్యాన్ని తీసుకురావద్దు

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి**



**కేసముద్రం ,ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):**
రైతులు వ్యవసాయ మార్కెట్ కి ధాన్యాన్ని తీసుకురావద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ కేసముద్రం మార్కెట్ యార్డులో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న మక్కలు సుమారు ఒక లక్ష 40 బస్తాలు పూర్తికాగా ఇంకా 50వేల బస్తాలతో మార్కెట్ యార్డులో నిల్వ ఉన్నయని, ప్రస్తుతం డీజిల్ కొరత ఏర్పడడంతో లారీలు రాకపోవడం వలన మార్కెట్ యార్డులో నిల్వ ఉన్న బస్తాలు తోలుకం ఆలస్యం అవుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రస్తుత పరిస్థితులలో డీజిల్ సమస్యను పరిష్కరించి నిల్వ ఉన్న బస్తాలను లారీలతో ఎర్డు నుండి బయటకు పంపించడానికి పోలీస్ యంత్రాంగం వ్యవసాయ మరియు సహకార శాఖ మార్కెటింగ్ శాఖ సమన్వయంతో ఇంకా సుమారు మరో పది రోజుల సమయం పట్టే అవకాశం ఉందని వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని కేసముద్రం మండల మొక్కజొన్న రైతులు తమ మొక్కలను ఇంటి వద్దనే లేదా చిలకల వద్ద భద్రపరచుకొని తదుపరి షెడ్యూల్ ప్రకారం తేదీలు ప్రకటించే వరకు మార్కెట్ యార్డుకు మొక్కజొన్నలు తీసుకురాకూడదని, మొక్కలను ధాన్యాలను తీసుకువచ్చి మార్కెట్ గేట్ల వద్ద రోడ్లపై నిలిపి తోటి రైతులకు మార్కెట్ కార్యకలాపాలకు ఆటంకం కలిగించకూడదని కోరారు.

# విద్యార్థుల నమోదుకై ఉపాధ్యాయుల వినూత్న ప్రచారం

**-ముందస్తు బడిబాట కార్యాచరణ**




**తొర్రూరు, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ):**
తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం వినూత్న రీతిలో బడిబాట కార్యక్రమానికి స్వీకారం చుట్టారు.ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న మౌళిక వసతులు,ఉన్నత విద్యార్హతలతో పాటుగా,అపార అనుభవం కలిగిన ఉపాధ్యాయ శిక్షణ పొందిన,నిష్ణాతులైన ఉపాధ్యాయబృందం,ఆంగ్లంమాధ్యమంలోసామర్థ్యాధార,కృత్యాధార, నైతిక విలువలతో కూడిన విద్యార్థి కేంద్రీకృత విద్యాబోధన,పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే పాఠశాల గ్రంథాలయం,శారీరక,మానసిక వికాసానికి దోహదపడే క్రీడా నైపుణ్యాన్ని పెంచే క్రీడాసామాగ్రితో ఆట పాటలలు మరియు లిట్రసీ పోటీల నిర్వహణ,సకాలంలో ఉచితంగా అందించే ఏకరూప దుస్తులు,సన్న బియ్యంతో కూడిన పౌష్టికవిలువ కలిగిన మధ్యాహ్న భోజనం పథకం,పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,ఈ నూతన విద్యా సంవత్సరంలో అందించే ఎడ్యుకేషనల్ కిట్ లాంటి సదుపాయాలను హైలెట్ చేస్తూ,అందంగా ముద్రించిన కరపత్రాలతో, ర్యాలీతో పాటు ఇంటింటికి వెళ్లి మౌఖిక ప్రచారం చేయడం ఓ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలుస్వాతిఉపాధ్యాయులుసరిత,సునిత,సంధ్యారాణి ప్రవీణ్ కుమార్,శిరీష యమున,సతీష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ప్రతినిధులు, తల్లిదండ్రులు,విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనే రైతులకు “గిట్టు బాటు ధర”

**- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్-వావిలాల లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం**





**నెల్లికుదురు, ఏప్రిల్ 28,(ప్రజా జ్యోతి):**
తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పాడ్డకా రైతులకు పెద్ద పీట వేసి గిట్టు బాటు ధర కల్పించ డం జరిగిందని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు.మంగళవారం మహబూబాబాద్ ని యోజక వర్గం నెల్లికుదు రు మండల కేంద్రాలో ని శ్రీరామగిరి సహకార సంఘం వారి ఆధ్వర్యం లోవావిలాల గ్రాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లా డుతూ, తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని అంతేకాకుండా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పా టు బోనస్ ని కూడా ఇస్తుందన్నారు.రైతు భరోసా నిధులు కూడా ఇస్తుందని, రైతు సంక్షే మం కోసంఅనేక సంక్షే మ పథకాలు అమలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కింద న్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు కేంద్రానికి తీసుకు రావాలని ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరకే అమ్ముకోవాలని. అల కాకుండా దళారుల మాటలు నమ్మి రైతులు మోస పోవద్దని సూచించారు.రైతులు పండించిన పంటను తమ పొలంల దగ్గర్నె శుభ్రం చేసుకొని మార్కెట్ కు తీసుకు వచ్చిన యేడల వెంటనే ధాన్యాన్ని కాంటాలు చేయడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ చందా నరేష్. స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు స్థానిక సర్పంచ్ గోగుల మమత ప్రశాంత్, శ్రీ రామగిరి సర్పంచ్ మాధరి ప్రశాంత్ సి ఇ ఓ కత్తులవెంకన్న, కాంగ్రెస్ యూత్ నా యకులు అశోక్, సతీష్ యాకన్న, తవిశెట్టి రాకేష్, సోషల్ మీడి యా గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులువ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డీజిల్,పెట్రోల్‌కు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

**-తహశీల్దార్ నాగరాజు**



**బయ్యారం,ఏప్రిల్ 28. ప్రజా జ్యోతిః**
డీజిల్, పెట్రోల్‌కు కృత్రిమ కొరత సృష్టించి వినియోగదారులకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని మండల తహశీల్దార్ నాగరాజు హెచ్చరించారు.బయ్యారం మండల కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ ను మంగళవారం తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ ప్రశాంత్ బాబుతో కలిసి బంక్ ను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం డీజిల్,పెట్రోల్ కొరత లేదని,కృత్రిమ కొరత సృష్టించడం వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు చేపడతామన్నారు.జిల్లాలో డీజిల్, పెట్రోల్ నిల్వలు సమృద్ధిగానే ఉన్నాయని,ఈ విషయంలో వాహనదారులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.అలాగే వ్యవసాయానికి సంబంధించి హార్వెస్టర్లకు,మొక్కజొన్న లారీలు, అలాగే వ్యవసాయ సంబంధిత మిషన్లకు మొదటగా డీజిల్ సప్లై కు ప్రాధాన్య ఇవ్వాలని,బంకుల్లో కేవలం వాహనాలకు మాత్రమే చమురు వేయాలని,విడిగా క్యాన్లలో,డబ్బాల్లో పోయకూడదని ఆదేశించారు.ఈ తనిఖీలో ఆర్ఐలు ఉపేందర్, సందీప్,బంక్ యజమాని వీరన్న,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి

**- జిల్లా బాలల సంరక్షణ అధికారి నరేష్**






**బయ్యారం ఏప్రిల్ 28 ప్రజాజ్యోతిః.**
,బయ్యారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళిక లో భాగంగా మంగళవారం బయ్యారం కస్తూరిబా గాంధి బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు అవగాహన కార్యక్రమం కు జిల్లా బాలల సంరక్షణ అధికారి బలగాని నరేష్ పాల్గొని మాట్లాడుతూ యుక్త వయసులో బాలికలు శారీరక మానసిక మార్పుల గురించి వివరించడం జరిగింది. తాత్కాలిక ఆకర్షణకు లోనై ప్రేమ పేరుతో మోసపోతున్న యువతను ఏ విధంగా గుర్తించాలో అంగన్వాడీ టీచర్లకు బాలికలకు వివరించడం జరిగింది. ప్రస్తుత సామాజిక సోషల్ మీడియా మాధ్యమాలలో త్వరగా ఆకర్షితులై చదువుకునే వయసులో బాలికల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలకు వ్యాయామం,యోగా,ఇతర ఆటల పట్ల శ్రద్ధ వహించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ప్రేమ పేరుతో వెంటపడితే 1098కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ప్రాథమిక వైద్యుడు విజయ్ , జగ్గు తండ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, చైల్డ్ లైన్ సూపర్వైజర్ కళ్యాణి, నర్మద అంగన్వాడి సూపర్వైజర్ జ్యోతి, ఆశా సిబ్బంది తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిజ్ఞాస ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు గర్వకారణం-త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటనున్న విద్యార్థులు**

**-కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు**






**కేసముద్రం,ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):**
కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన "జిజ్ఞాస స్టూడెంట్స్ స్టడీ ప్రాజెక్టు" రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణంగా నిలిచిందనికళాశాల ప్రిన్సిపాల్ డా.డి. రాజు అన్నారు.కళాశాల తెలుగు విభాగ అధ్యాపకులు సోమ ప్రవీణ్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ ప్రాజెక్టును రూపొందించారని.అంతరిస్తున్న పల్లె గీతాలు -- కేసముద్రం ప్రాంత జానపద గేయాలు" అనే అంశంపై ఈ పరిశోధనాత్మక ప్రాజెక్టు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రమంగా కనుమరుగైపోతున్న జానపద గేయాలను సేకరించి, వాటి సాంస్కృతిక, సామాజిక ప్రాధాన్యతను వెలికితీయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యంగా ఉంది.ఈ ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో పాటు, మేలో హైదరాబాద్ లో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు విద్యార్థులు అర్హత సాధించారు. ఈ పోటీల్లో తమ ప్రతిభను చాటుకుని కళాశాలకు మరింత పేరు తీసుకురావాలని అధ్యాపకులు ఆకాంక్షిస్తున్నారు.రాష్ట్ర స్థాయికి ఈ ప్రాజెక్టు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రాజు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులతో పాటు ప్రాజెక్టు మార్గదర్శకుడు సోమ ప్రవీణ్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి వినూత్న పరిశోధనాత్మక కార్యక్రమాల్లో పాల్గొని కళాశాల ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు సృజనాత్మకతతో ముందుకు సాగాలని సూచించారు.కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఈ విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతుకు భద్రత

**- ధైర్యంగా పంట సాగు చేసి లాభాలు పొందాలి -రైతులను మోసగించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి**

**-రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**



**తొర్రూరు, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ):**
ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులకు ఆర్థిక భద్రత లభిస్తుందని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తెలిపారు.తొర్రూరు మండలం హరిపిరాల శివారులోని పామాయిల్ నర్సరీలో మంగళవారం ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ఫామ్ ఆయిల్ సాగుపై ఆయిల్ ఫీడ్ జిల్లా ఇన్చార్జి సిహెచ్ దయాకర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి తో కలిసి జంగా రాఘవరెడ్డి మాట్లాడారు.పంట మార్పిడి లో భాగంగా ఆయిల్ ఫామ్ సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.23 వేలకు పైగా పెంచామని చెప్పారు. రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 2.72 లక్షల ఎకరాల్లో 73,696 మంది రైతులు ఆయిల్ ఫామ్ సాగుచేస్తున్నారు. రానున్న మూడేళ్లలో విస్తీర్ణం 10 లక్షల ఎకరాలకు చేరాలన్నారు. కంపెనీలు నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కలను రైతులకు అందిస్తున్నాయని తెలిపారు.ఎకరా ఆయిల్పామ్ సాగుకు రూ.50 వేల వరకు మొక్కలు, డ్రిప్పు, పాండ్ నిర్వహణకు వివిధ రకాలుగా ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందన్నారు. మూడేళ్లపాటు ఆయిల్పామ్ సాగు చేస్తే నాలుగో ఏడాది నుంచి ఆదాయం వస్తుందన్నారు. రైతులందరూ ఆయిల్పామ్ సాగుపై మరింత దృష్టి సారించాలన్నారు.రైతుల సందేహాల నివృత్తి కోసం.. ఆయిల్ ఫెడ్ పరిధిలో సలహా కేంద్రాలు సైతం ఏర్పాటు చేశామని తెలిపారు.టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూపామ్ ఆయిల్ సాగుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని, రైతులు లాభసాటి పంటలు వేసి ఆదాయం పొందాలని సూచించారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొర్రూర్ లో ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫామ్ ఎండి యాస్మిన్ పాషా, ఓపిడి ప్రవీణ్ రెడ్డి, శాస్త్రవేత్తలు సుహాసిని, అధికారులు మరియాన, ఏఎంసీ చైర్మన్ లు తిరుపతిరెడ్డి, లావుడియా మంజుల భాస్కర్, తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్, హరిపిరాల సర్పంచ్ స్వాతి రాజు, దుబ్బ తండ సర్పంచ్ విజయ లుంబ, వివిధ గ్రామ సర్పంచులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కోసం బారులు

**కేసముద్రం,ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):**
పెట్రోల్ , డీజిల్ బంకుల్లో లేకపోవడంతో మంగళవారం వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఏ పెట్రోల్ బంకు వెళ్లిన నో స్టాక్ కనిపించడంతో వాహనదారులు నిరాశతో వెనుతిరిగారు.ఇదిలా ఉండగా కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి రోడ్లో గల పెట్రోల్ బంకులో వాహనదారులకు క్యాన్లు క్యూ లైన్ లో పెట్టి వేచి ఉన్నారు. మరోవైపు కేసముద్రం పోలీస్ స్టేషన్ రోడ్ లో గల పెట్రోల్ బంకులో పెట్రోల్ కోసం వాహనదారులు భారీగా క్యూ కట్టారు. స్టాకు ఉందని తెలవడంతో ట్రాక్టర్లు, లారీలు వేచి ఉన్నాయి కొంతమంది వాహనదారులు బాటిలతో బంకుల్లో పెట్రోలు తీసుకెళ్లారు. ఈ పెట్రోల్ కొరత తీరేది ఎన్నడో అంటూ ప్రజలు వాపోతున్నారు.






# గుప్త నిధుల కోసం గుట్టుగా తవ్వేస్తున్నారు

**లక్ష్మి నృరసింహ స్వామి గుట్టను**

**నాశనం చేస్తున్నారు**



**నర్సింహులపేట,ఏప్రిల్28(ప్రజా జ్యోతి ):** గుప్త నిధుల ముఠా సభ్యుల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతు న్నాయి.. పురాతన గుట్టలు,కోటలను లక్ష్యంగా చేసుకొని ధ్వంసం చేస్తున్నారు. పురాతన గుట్టల్లో నిధులు ఉన్నాయని యథేచ్చగా తవ్వేస్తున్నారు.మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కేంద్రం లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టలను అసరాగాచేసుకొనిరాత్రిపూట తవ్వేస్తున్నా రు. పక్కనున్నటువంటి అడ్డగుట్టలపై పూర్వం కాకతీయ రాజులు పరిపాలించేవారు.గుట్టలపై ఫిరంగులు, రాతి కోటలు గుహలు ఉన్నాయి.ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ప్రాచీన కట్టడాల్లో గుప్తనిధులు దొరుకుతాయన్న ఆశతో గుట్టు చప్పుడు కాకుండా తవ్వేస్తూ నాశనం చేస్తున్నారు. అధికారులు చొరవ చూపి ధ్వంసం కాకుండా నిఘా పెంచాలని స్థానికులు,శ్రీ యోగానంద లక్ష్మీ నృరసింహ సేవా సమితి వారు కోరుతున్నారు.

## ఎస్సై బదిలీపై టపాసులు కాల్చి సంబరాలు

**నర్సింహులపేట,ఏప్రిల్28(ప్రజా జ్యోతి ):**




మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ బదిలీ నేపథ్యంలో మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు కాల్చి సంబరాలు చేసుకు న్నారు. పెద్దనాగారం గ్రామానికి చెందిన భూక్య రవి, విచ్చిరాంతండాకు చెందిన గూగులోత్ లక్పతి,రూపుల తండాకు చెందిన గూగులోత్ లక్ష్మణ్ లు ఎస్సై తన చట్టాన్ని అతిక్రమించాడని ఆరోపిస్తూ,అధికార పార్టీకి కొమ్ముకాస్తూ మాపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేశాడని,ఇసుక మాఫియా కథనాల గురించి పత్రికల్లో కథనాలు ప్రస్తావిస్తావా అంటూ.. బెదిరించాడని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయాన్ని మంగళవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు.

## ఉపాధి హామీ కూలీలు అప్ర మతం గా ఉండాలి

**-సర్పంచ్ మాధరి ప్రశాంత్**

**-కూలీలకు మెడికల్ కిట్లు పంపిణి**



**నెల్లికుదురు, ఏప్రిల్ 28,(ప్రజా జ్యోతి):**వేసవి కాలం దృష్ట్యా పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలు అప్రమ తంగా ఉండాలని సర్పంచ్ మాదరి ప్రశాం త్ సూచించారు.మంగ ళ వారం నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఎంజి ఎన్ ఆర్ ఇ జి ఎస్) కూలీలకు వేసవి ఎండల దృష్ట్యా ఆరోగ్య జాగ్రత్తల్లో భాగంగా (ఓర్ఎస్ )ప్యాకెట్లు ఇతరమెడికల్ హెల్త్ కిట్లను పంపిణీ గావించారు.ఈ సంద ర్భంగా గ్రామ సర్పంచ్ ప్రశాంత్ మాట్లాడు తూ,వడదెబ్బ నివార ఎండలో పని చేసే కూలీలు డీహైడ్రేషన్‌కు గురికా కుండా ఉండటా నికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కిట్లను పంపిణీ చేశామ న్నారు.ఆరోగ్య సాధార ణంగా ఇందులో ఓఆర్ ఎస్ ప్యాకెట్లు, ఎండ నుంచి రక్షణ కోసం ఇతర ప్రాథమిక చికిత్స సామాగ్రి పంపిణి చేశా రు.కూలీలకు పని ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందు బాటులో ఉంచాలని ఫీల్డ్ అసి స్టెంట్ కు సూ చించారు.అధిక ఎండ లో కూలీలు పని చేయ కూడదాని నీడలో చెట్ల కింద విశ్రాంతి తీసుకో వాలన్నారు.ఈ కార్య క్రమం లో ఫీల్డ్ అసిస్టెం ట్ గుగులోత్ నాగమణి గ్రామస్తులు మద్దెల సమ్మయ్య, నిరునేని కొమురు మాళ్ళు, గొల్లపల్లి యాదగిరి, ఎడ్ల ప్రభా కర్,ఉప్పలయ్య తదితరులు పాల్గొ న్నారు.

## ఇద్దరు కొడుకులకు ఉరివేసి తండ్రి ఆత్మహత్య

### తొర్రూరు పట్టణశివారులో దారుణఘటన



**తొర్రూరు, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు పట్టణ శివారులోసోమవారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది.తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుంశావలి (30)అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై, తన ఇద్దరు కొడుకులైన కిన్నెర విలాస్ (5) కిన్నెర వికేష్ (3)ఉరివేసి అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుంశావళి మెకానిక్ పనిచేస్తూ జీవన కొనసాగించేవాడు. ఇటీవల కాలంలో అతను మద్యానికి బానిస అయ్యి తరచు తన భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. ఇటీవల కుటుంబంలో కలహాలు అధికం కావడంతో జీవితంపై అభివృద్ధి చెంది సోమవారం తన ఇద్దరు కొడుకులు తీసుకొని అమ్మాపురం గ్రామం నుండి తొర్రూరు పట్టణ శివారు వ్యవసాయ మార్కెట్ సమీపానికి వెళ్లి ఆ ప్రాంతంలోని చెట్ల మధ్యలో ఒక చెట్టుకు తన ఇద్దరు కొడుకులకు ఉరివేసి తాను కూడా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం పశువుల కాపరులు వీరిని గుర్తించి పోలీసులు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే తొర్రూర్ సీఐ గణేష్, ఎస్సై ఉపేందర్ పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న కాలీఫ్లవర్ చేనులోని వేప చెట్టుకు ముగ్గురూ ఉరివేసుకున్నట్లు గుర్తించారు.పోలీసులు మృతదేహాలను కిందికి దించి పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ కలహాలే ఈ దారుణానికి కారణమై ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు.

## అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో అన్నదానం



**మరిపెడ,ఏప్రిల్28(ప్రజాజ్యోతి) :** అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని స్వామి అయ్యప్పన్ అన్నదాన సంతర్పణ కమిటీ అధ్యక్షుడు గంధసిరి రమేష్ అన్నారు.అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన పవిత్ర ఉత్తర నక్షత్ర పర్వదినం సందర్భంగా మరిపెడ పట్టణంలోని అలంకార్ సెంటర్ లో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి నెల ఉత్తర నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకొని అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు, పడిపూజను నిర్వహించి అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు.ఈకార్యక్రమంలో ఏబివిపి జిల్లా అధ్యక్షుడు ఉప్పలయ్య,గుండగానిసుందర్,ఇస్లావత్ నగేష్,మామిడాల మునేష్,తల్లాడ అశోక్, వెంకటనారాయణ,బొడ్డు సంపత్,పులకాని నవీన్ రెడ్డి,నాగేశ్వర రావు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### -రైతులకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం-ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్





**కేసముద్రం,ఏప్రిల్ 28( ప్రజాజ్యోతి ):** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ చేయమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యమురళి నాయక్ అన్నారు.కేసముద్రం మున్సిపాలిటీ పరిధి ధన్నసరి గ్రామంలో పిఎ ఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు పెద్దపీట వేసిందని అంతేకాకుండా రైతులు పండించిన వరి ధాన్యం పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇస్తుందని రైతు భరోసా నిధులు ఇస్తుందని అంతేకాకుండా రైతు సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని దళారులను ఆశ్రయించవద్దని పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు ధారావత్ కిషోర్, తరాల వీరేష్, గుగులోత్ దస్రు నాయక్, బండారు వెంకన్న, నీలం దుర్గేష్, మార్కెట్ డైరెక్టర్లు చింతకుంట్ల యాదగిరి, ఎండి ఆయూద్ ఖాన్, మహబూబాబాద్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, సీఈవో మల్లారెడ్డి, ఏవో వెంకన్న, అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చికాగో పోరాట అమరవీరుల స్ఫూర్తితో హక్కులకై పోరాడుదాం

### -టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి




**కొత్తగూడ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతిః** చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. 140వ మేడే వేడుకల సందర్భంగా జిల్లాలోని కొత్తగూడ, పోగుళ్లపెల్లి, ఓటాయి తదితర గ్రామాల్లో మాట్లాడుతూ కార్మికులకు మేడే ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణత్యాగాలు, సుదీర్ఘ ఉద్యమాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాలరాస్తోందని రవి విమర్శించారు. బ్రిటిష్ కాలంలోనే సాధించుకున్న కనీస వేతనాలు, సంఘం పెట్టుకునే హక్కులను ప్రస్తుత పాలకులు రద్దు చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చేలా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఇందుకోసం కార్మికవర్గం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని కోరారు. కేంద్రం తెచ్చిన ఈ నల్ల చట్టాలను (లేబర్ కోడ్స్) తెలంగాణలో అమలు చేయబోమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తక్షణమే తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది మేడే సందర్భంగా దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా, లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడాలని జాతీయ, రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపును కార్మికులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు ల్యాదల్ల రాజు, భవన నిర్మాణ కార్మిక నాయకుడు పెద్ది లక్ష్మణ్, హమాలి యూనియన్ నాయకులు సోమ నరసయ్య, శ్రీను, ప్రకాష్, ఈశ్వరరావు, హరీష్, యాదయ్య, చందు, బాలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కురవి యువకుడికి డిజిటల్ ఐకాన్ అవార్డు




**కురవి, ఏప్రిల్ 28,(ప్రజాజ్యోతి):** కురవి మండలానికి చెందిన మమిడాల భర్గవ్‌కు హైదరాబాద్‌లో జరిగిన "ఆరోగ్య మహోత్సవ్--2026"లో డిజిటల్ ఐకాన్ అవార్డు లభించింది.ప్రముఖ సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా ఆయన సత్కారం పొందారు.ఫుడ్,లైఫ్‌స్టైల్ రంగంలో సోషల్ మీడియాలో వినూత్న కంటెంట్‌తో గుర్తింపు పొందిన భర్గవ్ ఈ అవార్డు సాధించారు.ఈ సందర్భంగా ఆయనకు స్థానికంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# 'హిందూ సమ్మేళనం' ప్రచార గోడ పత్రికల ఆవిష్కరణ



**కేసముద్రం,ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):** స్థానిక కేసముద్రం మండల కేంద్రంలో మే 2న నిర్వహించ తలపెట్టిన భారీ "హిందూ సమ్మేళనం" కార్యక్రమానికి సంబంధించి ప్రచార కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం కేసముద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో సమ్మేళనానికి సంబంధించిన ప్రచార సామగ్రిని గోడ పత్రికను నిర్వాహకులు అభయాంజనేయస్వామి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శ్రవణ్ గారి చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మేళనం సభ్యులు మాట్లాడుతూ.. హిందూ ధర్మ పరిరక్షణే ధ్యేయంగా నిర్వహించ తలపెట్టిన ఈ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలు , ఫ్లెక్సీలు మరియు వాల్ పోస్టర్లను మంగళవారం నాడు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ గోడ పత్రికల ద్వారా గ్రామాలలోని హిందూ బంధువులందరికీ సమాచారం చేరవేసి, సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక హిందూ బంధువులు, ధర్మ పరిరక్షకులు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు మరియు సమ్మేళనం నిర్వహణ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దలారులను నమ్మి రైతులు ధాన్యం బయట అమ్ముకోవద్దు

**-'ఎ' గ్రేడ్ ధర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలతోనే సాధ్యం**

**-జోగిపేట వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి**




**అందోలు, ఎప్రిల్28, (ప్రజాజ్యోతి):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి బయట తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, పర్సన్ ఇంచార్జ్ వినయ్ కుమార్ లతో కలిసి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రంను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దొడ్డు వడ్లు ఏ గ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి 2369 పైరభుత్వం అందిస్తుందని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. రైతులు పండించిన పంటలో తాలు లేకుండా చేసి అమ్మడం ద్వారా మిల్లర్లు తరుగు తీసే అవకాశం ఉండదన్నారు. కాబట్టి రైతులు తరుగు నష్టాన్ని నివారించుకునేందుకు మార్కెట్ పరిధిలో అందుబాటులో ఉన్న ధాన్యం నుంచి తాలును వేరు చేసే అధునాతన యంత్రాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవలో జోగిపేట మార్కెట్ కమిటీ కార్యదర్శి సునీల్ కుమార్, ఎఓ శ్రీహరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. నాగరాజు, బిక్షపతి, మొహమ్మద్ ఫరుక్ అలీ, మూడవ వార్డ్ కౌన్సిలర్ ఎం. అరుణ కుమారి, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ జి. నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి.శివరాజ్, నాయకులు పి.మధుసూదన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ సిబ్బంది భరత్, అంబయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రంగనాయక స్వామి కళ్యాణం

**- మారు మ్రోగిన గోవిందా నామస్మరణం**







**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 28 :** మండలంలోని రంగంపేటలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాయక స్వామి పంచాహ్నిక కళ్యాణ, రథోత్సవ వేడుకలు గత మూడు రోజుల నుండి వైభవంగా కొనసాగుతూ వస్తున్నాయి. వేడుకల్లో మూడవరోజు మంగళవారం స్వామి వారి కళ్యాణం వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆలయ మంటపంలో రంగనాయక స్వామి,లక్ష్మీదేవి,భూదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వేద పండితులు విచ్చేసి కళ్యాణ వేడుకలను వేదమంత్రోచ్ఛరణల మధ్య,భక్తుల గోవింద నామాలతో వేడుకగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ,స్వామివారికి భక్తులుఓడిబియ్యాన్ని, మొక్కల ను చెల్లించుకున్నా రు.తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రి స్వామివారికి హనుమంత వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగె స్వర్ణలత విజయ్ కుమార్,ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు బండి పోచయ్య, బొద్దుల వెంకటనారాయణ, కామిని శ్రీనివాస్ ,ప్రభాకర్, రమేష్ బాబు, విజయ్ కుమార్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**-ఎస్సై చిర్ర రమేష్ బాబు**

**-రైతులను మోసం చేసి వ్యాపారి అరెస్ట్**



**నెల్లికుదురు. ఏప్రిల్ 28,(ప్రజా జ్యోతి):** అరు గాలం శ్రమించి పండిన పంటను విక్రయించే ముందు దళారులను నమ్మి మోసపోవద్దని ఎస్సై చిర్ర రమేష్ బాబు సూచించా రు.వరి దాన్యంను 440 క్వింటాళ్లు కొని డబ్బు లు ఇవ్వకుండా తప్పిం చుకొని తిరుగుతున్న వ్యక్తిని అరెస్ట్ చేయడం యడం జరిగిందన్నా రు.మంగళ వారం మీడియా సమావేశంలో వివరాలను తెలియ జేస్తూ, రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆరుగురి రైతుల వద్ద గత సంవత్సరం యాసంగీ పంట నిమి త్తమై 440 క్వింటా ళ్ల వరి దాన్యం కొని అట్టి దాన్యం కు సంబం దించిన 9 లక్షల 20 వేల రూపాయలు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతుం డగా,వరి ధాన్యం అమ్మిన రైతులు పది నెలల పాటు పంటను కొన్న వ్యక్తిని పదే పదే అడిగిన,ఆవ్యక్తి డబ్బు లు ఇవ్వకపోయే సరికి, ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో అట్టి విషయం రైతులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి పిర్యా దు చేయడం జరిగింద ని,బేతిగల్ గ్రామానికి చెందిన రెనుకుంట్ల శ్రీనివాస్ అను వ్యాపా రిపై ఛీటింగ్ కేసు నమోదు చేసినట్లు రైతులను మోసం చేసి, రైతులకు డబ్బులు ఇవ్వకుండా తప్పించు కొని తిరుగుతున్న, నిందితుడు అయిన రెనుకుంట్ల శ్రీనివాసు , స్వస్థలం బేతిగల్ గ్రామం,వీణవంక మండలం,కరీంనగర్ జిల్లా అను అతను ఎవ్వరికీ చెప్పకుండా హుజూరాబాద్ టౌన్ లో ఉంటున్న విషయం తెలుసుకొని,అత ని ఇంటి వద్ద అరెస్ట్ చేసి,రిమాండ్ నిమ్మి తం కోర్టు ముందు హాజ రుపరచడం జరిగింద న్నారు.కోర్టు ఉత్తర్వుల మేరకు మహబూ బాబాద్ సబ్ జైలు కు తరలించడంజరిగిందన్నారు. అమాయక రైతులను మోసం చేస్తే వారి పై కఠిన చర్యలు తీసుకోబడతాయని అవసరం అయితే అట్టి నిందితుల మీద పి.డి. యాక్ట్ కూడా నమోదు చేయబడుతుందనిదళారులను నమ్మి రైతు లు మోసపోవద్ద ని,తమ పంట అమ్మే ముందు, కొంటున్న వ్యక్తి గురించి తెలుసు కొని తాము పండించిన పంటను అమ్మాలని, పరిచయం లేని వారికి అమ్మి మోసపోవద్దని ఎస్సై రమేష్ బాబు ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

# మహిళా, బాలల చట్టాలపై విద్యార్థులకు అవగాహన

**సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి**

**భరోసా కోఆర్డినేటర్ సౌమ్య**

**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 28 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఐ డ్రీమ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరై, చట్టాలపై, తమ హక్కులపై, వ్యక్తిగత భద్రతపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ సౌమ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం వంటి అంశాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వేధింపులు, అనుచిత సంఘటనలు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని కోరారు. చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులు వంటి నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమల్లో ఉందని వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు తెలిసినా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. లింగ వివక్షత పై మాట్లాడుతూ, అమ్మాయిలు, అబ్బాయిలకు సమాన హక్కులు ఉన్నాయని, విద్య, ఉద్యోగం, అవకాశాలు, గౌరవం విషయంలో ఎటువంటి తేడా ఉండకూడదని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి విద్య, ఆరోగ్యం, రక్షణ, ప్రేమ, గౌరవంతో జీవించే హక్కు ఉందని తెలిపారు. అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని, ప్రమాద పరిస్థితుల్లో వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరోసా టీమ్ సభ్యులు,